బీఆర్ఎస్ కార్యకర్తల ముందస్తు అరెస్టు 8లో..

తలనీలాల టెండర్లు మళ్లీ వాయిదా 7లో..

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు

మహర్దశ



జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల

స్వయం ప్రతిపత్తి హోదాతో అరుదైన గుర్తింపు

పరీక్షల విభాగానికి కసరత్తులు...పాఠ్యాంశాల్లో మార్పులు

పీఎం ఉషా పథకం ద్వారా రూ. 5 కోట్లు మంజూరు

ఇప్పటికే పూర్తయిన టెండర్లు...ప్రారంభం కానున్న పనులు

జగిత్యాల, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు మహర్దశ పట్టుకుంది. తాజాగా యూనివర్సిటీ గ్రాంట్స్ క మిషన్ (యూజీసీ) జారీ చేసిన ఉత్తర్వుల ద్వారా స్వయం ప్రతిపత్తి హోదాతో ప్రత్యేక గుర్తింపును సంతరించుకుంది. రానున్న పదేళ్ల పాటు అటానమస్ హోదా కొనసాగుతుందని యూజీసీ ఉత్తర్వులో పేర్కొంది. మినీ విశ్వవిద్యాలయంగా రూపుదిద్దుకోనుంది. దీనికి తోడు పీఎం ఉషా పథకం ద్వారా కళాశాల నూతన భవన నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 5 కోట్లు మంజూరు చేయడంతో మరింత అభివృద్ధి ఖాయమైంది. సంబంధిత నిధులతో పనులు ప్రారంభించడానికి అనుగుణంగా ఇప్పటికే టెండర్ల ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. దీంతో కళాశాల అభివృద్ధి గణనీయంగా మెరుగుపడే అవకాశాలు ఉంటాయి. విశ్వవిద్యాలయం సిలబస్‌ను పాక్షికంగా మార్చుకునే వెసులుబాటు ఉంటుంది.

1998లో కళాశాల ఏర్పాటై దినదినాభివృద్ధి...

ప్రస్తుతం జిల్లా కేంద్రమైన జగిత్యాలలో 1998లో మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటైంది. సుమారు రెండున్నర ఎకరాల్లో 30 గదులతో కళాశాల నిర్వహిస్తున్నారు. ఈ కళాశాలలో వివిధ జిల్లాలకు చెందిన విద్యార్థులు ప్రవేశాలు పొందుతుంటారు. ఇటీవల బీ ప్లస్ ప్లస్, న్యాక్ గుర్తింపు పొందింది. కళాశాలలో డిజిటల్ ల్యాబ్, డిజిటల్ లైబ్రరీ, జిమ్, టీఎస్‌కేసీ సెంటర్ తదితర వసతులున్నాయి. ప్రస్తుతం కళాశాలలో సుమారు వెయ్యి మంది విద్యార్థులు చదువుతున్నారు. కళాశాలలో నిర్వహిస్తున్న బీఏ, బీకాం కంప్యూటర్స్, బీకాం కామర్స్, బీఎస్సీ, బీజడ్‌సీ, బీజడ్‌సీ కంప్యూటర్, ఎంపీసీఎస్ తదితర 6 కోర్సుల్లో 38 మంది అధ్యాపకులు బోధన చేస్తున్నారు. ఇటీవల న్యాక్ బృందం కళాశాలను పరిశీలించి ఇచ్చిన గ్రేడ్ ప్రకారం యూజీసీ పదేళ్ల పాటు స్వయం ప్రతి పత్తి హోదా (అటానమస్)ను కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

మినీ యూనివర్సిటీగా..

కళాశాలకు అటానమస్ దక్కడంతో మహిళా డిగ్రీ కళాశాల మినీ యూనివర్సిటీగా మారనుంది. పాఠ్యాంశాల తయారీలో మార్పులు, చేర్పు లు, పరీక్షల నిర్వహణ అంతా కళాశాలలోనే నిర్వహించనున్నారు. ఇప్ప టివరకు యూని వర్సిటీపై ఆధారపడి పరీక్షలు నిర్వహిం చాల్సి ఉండేది. ఇక కళా శాలలో కొత్త కోర్సులు ప్రారంభం, ఫీజుల నియంత్రణ, వంటి నిర్ణ యాలు తీసుకునే వెసులు బాటు ఉంది. యూనివర్సిటీకి ప్రతీ యేటా చెల్లించే లక్షలాది రూపాయల ఫీజులు కళాశాలకు దక్కనుం డడంతో మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంది. యూజీసీ నిబంధనల ప్రకారం బోధన సాగనుంది. స్వయం ప్రతిపత్తి కళాశాలలో బోధన పద్ధతులు ప్రత్యేకంగా ఉండాల్సి ఉంది. ఈ విషయంలో అధ్యాప క బృందం బోధన విధానంలో తులనాత్మకంగా పరిశీలన జరిపి పలు మార్పులు చేయనున్నారు.

పరీక్షల విభాగానికి కసరత్తు...

స్వయం ప్రతిపత్తి గల కళాశాల సొంత పరీక్షల విభాగం కలిగి ఉండాలి. పరీక్షల విభాగం, పరీక్షల నియంత్రణ అధికారి ఏర్పాటు, ఇక నుంచి సొంతంగా ప్రశ్నపత్ర రూపకల్ప, పరీక్షల నిర్వహణ, పరీక్ష జవాబు పత్రాల స్పాట్ వాల్యుయేషన్, ఫలితాల ప్రకటన వంటివి పరీక్షల విభాగం నిర్వహించాల్సి ఉంది. అందుకు ప్రణాళిక సిద్ధం చేసు కుంటున్నారు. మెమోల ముద్రణ కూడా కళాశాల ఆధ్వర్యంలోనే జరగ నుంది. మూల్యాంకన విధానంలో అర్హత పరీక్షకు 30 మార్కులు, రాత పరీక్షకు 70 మార్కులు కేటాయించనున్నారు.

కమిటీల ఏర్పాటు..

కళాశాలకు అటానమస్ హోదా దక్కడంతో అభివృద్ధికి అవసర మైన ప్రత్యేక కమిటీలు ఏర్పాటు కానున్నాయి. కళాశాల అవసరాలకు అనుగుణంగా గవర్నింగ్ బాడీ, అకాడమిక్ కౌన్సిల్, ఫైనాన్స్ కమిటీ, ప్రతీ సబ్జెక్టులో బోర్డ్ ఆఫ్ స్టడీస్ కమిటీలు ఏర్పాటు కానున్నాయి. ఈ కమిటీ నిర్ణీత వ్యవధుల్లో సమావేశాలను నిర్వహించి కీలకంగా చోటు చేసుకోవాల్సిన మార్పులపై చర్చించి సలహాలు, సూచనలు ఇవ్వనున్నాయి.

నిధుల మంజూరు...

జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం ఉషా పథకం కింద రూ. 5 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఆ నిధులతో ప్రత్యేకంగా నూతన భవనం నిర్మాణం జరగనుంది. కళాశాల నూతన భవన నిర్మాణ నమూనాను ఇప్పటికే రూపొందించారు. రూ. 5 కోట్ల నిధులతో చేపటనున్న పనులకు టెండర్ల ప్రక్రి యను అధికారులు పూర్తి చేశారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ మాకునూ రి సంజయ్ కుమార్ ప్రత్యేక శ్రద్ధతో సంబంధిత నిధులతో చేపట్టాల్సిన పనులను గుర్తించడం, టెండర్ల ప్రక్రియ పూర్తి చేయడం, పనులు ప్రారంభించడంపై దృష్టి సారించారు.

కళాశాలకు ప్రత్యేక గుర్తింపు

డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్, ఎమ్మెల్యే



జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు అటానమస్ హోదాతో ప్రత్యేక గుర్తింపు వచ్చింది. దీంతో కళాశాలలో అనేక మార్పులు చోటు చే సుకోనున్నాయి. విద్యార్థులకు అవసరమైన మరిన్ని కోర్సుల నిర్వహణ, పరీక్షలు నిర్వహించడం నుంచి మొదలుకొని మెమోలు జారీ చేయడం వరకు ఇక్కడే జరగనుంది. దీనికి తోడు రూ. 5 కోట్ల పీఎం ఉషా పథకం నిధులు రావడంతో అభివృద్ధి పరుగులు పెట్టనుంది.

అన్ని వర్గాల సహకారాలతో...

డాక్టర్ కల్వకుంట్ల రామకృష్ణ, ప్రిన్సిపాల్, జగిత్యాల



అన్ని వర్గాల సంపూర్ణ సహాయ సహకారాలతో కళాశాలను అభివృద్ధి చేయడం, అద్భుతమైన ఫలితాలు సాధించడంపై దృష్టి సారించాము. అధ్యాపక బృందంతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు ఇలా అన్ని వర్గాల సహకారాలను తీసుకుంటూ ముందుకు వెళ్తున్నాము. కళాశాలకు అటానమస్ హోదా రావడం, పీఎం ఉషా పథకం కింద రూ. 5 కోట్లు మంజూరు కావడం సంతోషదాయకం.

వంద శాతం ఫలితాలు సాధించాలి

కలెక్టర్ సత్య ప్రసాద్



మాట్లాడుతున్న కలెక్టర్ సత్య ప్రసాద్

జగిత్యాల, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఫలితాలు సాధించాలని కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో గల ఆడిటోరియంలో 2025 మార్చిలో జరగబోయే పదవ తరగతి పరీక్షల సన్నాహక సమావేశాన్ని డీఈవో జగన్ మోహన్ రెడ్డితో పాటు మండల విద్యాధికారులు, నోడల్ అధికారులు, రెసిడెన్షియల్ పాఠశాలల కో ఆర్డినేటర్లు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఫలితాలు సాధించే విధంగా కార్యాచరణ రూపొందించాలన్నారు. ముందుగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతిలో చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించాలని సూచించారు. రాబోయే ఏడు నెలలు వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. చదవడం, రాయడంలో శిక్షణ ఇచ్చి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో క్వాలిటీ కో ఆర్డినేటర్ కొక్కుల రాజేశ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, పాఠశాలల రీజనల్ కో ఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

● డీఆర్డీవో రఘువరణ్

మల్యాల, సెప్టెంబరు 13: స్వశక్తి సంఘాల మహిళలు బ్యాంకుల ద్వారా అందించే రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని డీఆర్డీవో రఘువరణ్ అన్నారు. మహిళ స్వశక్తి పథకంలో భాగంగా మండలంలోని రామన్నపేటలో వేములవాడ అరుణ అనే స్వశక్తి సంఘ సభ్యురాలు బ్యాంక్ లింకేజీ, వీవో ద్వారా రూ.4లక్షలతో ఏర్పాటు చేసిన క్యాంటీన్ శుక్రవారం డీఆర్డీవో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అందించే రుణాలు పొంది ఉపాధి పొందడం ద్వారా లక్షాధికారులు కావాలని ఆకాంక్షించారు. మహిళలు ఉపాధి పొందడానికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు కూడా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీవో చరణ్‌దాస్, స్త్రీనిధి ఆర్ఎం, భూకైలాస్, ఏపీఎం రాజయ్య, సీసీలు గంగరాజం, మల్లేశం, ప్రభాకర్, కృష్ణమోహన్, వీవోఏ పుష్పలత, స్వశక్తి మహిళలు పాల్గొన్నారు

ముమ్మరంగా శానిటేషన్ పనులు

జగిత్యాలరూరల్, సెప్టెంబరు 13 : జగిత్యాల అర్బన్ మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీ అధికారులు ముమ్మరంగా శానిటేషన్ పనులు నిర్వహిస్తున్నారు. కలెక్టర్ బి. సత్యప్రసాద్ క్షేత్రస్థాయి పర్యటనలతో అధికారులు అప్రమత్తమయ్యారు. జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట, హస్నాబాద్, మోతె, తిప్పన్నపేట గ్రామాల్లో జగిత్యాల అర్బన్ ఎంపీఓ సలీం ఆధ్వర్యంలో డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామంలో ఫాగింగ్, స్ప్రే, పిచ్చిమొక్కలు, నిల్వ ఉన్ననీటిని తొలగించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్యదర్శులు కొమురయ్య, రమేష్, అజయ్, ప్రమోద్, కృష్ణచైతన్య, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

అధికారులకు గణేష్ ఉత్సవ కమిటీ విజ్ఞప్తి

జగిత్యాల అర్బన్, సెప్టెంబరు 13: జగిత్యాల పట్టణంలో ఈ నెల 16,17 తేదీలలో గణేష్ నిమజ్జన వేడుకలను పురస్కరించుకొని పట్టణంలో నిమజ్జన ఏర్పాట్లు పగడ్బందీగా నిర్వహించాలని ప్రభుత్వ అధికార గణానికి గణేష్ ఉత్సవ కమిటీ బాధ్యులు విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని గణేష్ నిమజ్జన వేడుకలు జరిగే చింతకుంట చెరువును శుక్రవారం కమిటీ సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమ, మంగళ వారాల్లో జరిగే ప్రధాన నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో నాయకులు ఏసీఎస్ రాజు, బోయిని పద్మాకర్, ఆన్‌కార్ సుధాకర్, జిట్టవేణి అరుణ్, ఠాకూర్ కిషోర్‌సింగ్, రాములు, గాజోజు సంతోష్, పరందాములు, నారెందుల శ్రీనివాస్ తదితరులున్నారు.

తిర్మలాపూర్‌లో చిరుత కలకలం

గొల్లపల్లి, సెప్టెంబర 13: గొల్లపల్లి మండలంలోని తిరుమలాపూర్ (పీడీ)లో చిరుత కనిపించిందన్న వార్త దావనంలా వ్యాపించడంతో మండలంలో తీవ్ర కలకలం రేపింది. దీంతో శుక్రవారం రాత్రి గ్రామస్థులతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో తీవ్ర భయాందోళన నెలకొంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి పండ్లు అమ్ముకోవడానికి వచ్చిన వ్యక్తికి గ్రామంలోని మజీద్ సమయంలో చిరుత కనిపించిందని గ్రామస్థులకు తెలిపాడు. వెంటనే అప్రమత్తమైన ఓ గ్రామస్థుడు డయల్ 100కి ఫోన్ చేశాడు. దీంతో ఎస్సై చిర్ర సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు, అటవీ శాఖ సిబ్బంది గ్రామానికి తరలివచ్చి పరిసర ప్రదేశాలను పరిశీలించారు. ఎక్కడ చిరుత సంచరించిన ఆనవాళ్లు కనిపించకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు భయాందోళనకు గురి కావద్దని, తగు జాగ్రత్తలను సూచించారు. అయితే పండ్ల వ్యాపారి నిజంగా చిరుతను చూశాడా లేక మరేదైనా చూసి చిరుతగా పొరపడ్డాడా అనేది తేలియడం లేదు.

నరసింహుడి సన్నిధిలో ప్రభుత్వ విప్ పూజలు

ధర్మపురి, సెప్టెంబరు 13: ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ శుక్రవారం సందర్శించారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం వేదపండితులు, అర్చకులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆయనను ఘనంగా ఆశీర్వదించారు. ఆలయ సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్ స్వామి శేష వస్త్రం, ప్రసాదాలు బహూకరించి సత్కరించారు.

ప్రాథమిక సహకార సంఘం పాలక వర్గ సమావేశం



సభ్యులకు రుణాలు అందిస్తున్న చైర్మన్

బీర్‌పూర్,సెప్టెంబరు 13: మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం పాలక వర్గం సమావేశాన్ని శుక్రవారం సంఘం అధ్యక్షులు ముప్పాల రాంచందర్ రావ్ అధ్యక్షతన నిర్వహించారు. సంఘం పరిధిలోని సభ్యులకు 4కోట్ల 71లక్షల రుణమాఫీ రాగా అందులో 4కోట్ల 66లక్షలు పంపిణీ చేసినట్లు సమావేశంలో వివరించారు. కేడీసీసీ బ్యాంక్ ద్వారా 50 లక్షల రూపాయలను మంజూరు చేసినట్లు సభ్యులకు తెలిపారు.

సంఘంలో నూతనంగా సభ్యులుగా చేరిన 35 మందికి రుణాలు అందించినట్లు సంఘం చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం పాలకవర్గ సభ్యులు మందాటి సాగర్,సంఘం ఉపాధ్యక్షు లు వురడి కొమురెల్లి, సీఈవో అయ్యోరి తిరుపతి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

కలెక్టర్ సత్యప్రసాద్



ఆస్పత్రి పరిసరాలను పరిశీలిస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు

సారంగాపూర్, సెప్టెంబరు, 13: ఆస్పత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సారంగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఆస్పత్రి చుట్టూ ఉన్న పరిసరాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఆస్పత్రి చుట్టూ పిచ్చి మొక్కలను వెంటనే తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించి అక్కడ ఉన్న రోగులతో మాట్లాడారు. ఆస్పత్రిలో వసతులు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందించే మందుల వివరాలను తెలుసుకున్నారు. రోగుల గదిలో మందుల డబ్బాలు ఉండటం చూసి వెంటనే వాటిని మరో గదిలోకి మార్చాలని సూచించారు. సారంగాపూర్ మండలంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటనతో అన్ని శాఖ అధికారులు అలెర్ట్ అయ్యారు. ఆర్డీవో మదుసుధన్, తహసీల్దార్ వరందన్, ఎంపీడీవో గంగాధర్, జిల్లా ఉపవైద్యాధికారి శ్రీనివాస్, మాత శిశు సంక్షేమశాఖ అధికారి డాక్టరు జైపాల్‌రెడ్డి, డాక్టరు శివకుమారి, ఆర్ఐ క్రిష్ణ పాల్గొన్నారు.

రోళ్లవాగు ప్రాజెక్టును సందర్శించిన కలెక్టర్

బీర్‌పూర్: బీర్‌పూర్ మండలంలోని రోళ్లవాగు ప్రాజెక్టును శుక్రవారం కలెక్టర్ బి.సత్యప్రసాద్ సందర్శించారు. ప్రాజెక్టు నిర్మాణాన్ని పరిశీలించి ప్రాజెక్టు సామర్థ్యం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు ప్రస్తుతం 0.25 టీఎంసీ నుంచి 0.949 టీఎంసీ వరకు పెంచడంతో ముంపునకు గురవుతున్న భూముల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముంపునకు గురవుతున్న భూములకు బదులుగా ఇచ్చే ప్రభుత్వ భూముల గురించి, అటవీ అనుమతుల ప్రక్రియ గురించి నీటి పారుదల శాఖ, అటవీ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు సుధన్, నీటిపారుదల శాఖ డీఈఈ చెక్రు నాయక్, పారేస్టు రేంజ్ అధికారి శ్రీనాథ్, బీర్‌పూర్ తహసీల్దార్ మంతాజ్‌బుద్దీన్, సెక్షన్ అధికారి గంగారాం, ఎంపీడీవో లచ్చాలు, ఆర్ఐ శ్రీనివాస్, ఎంపీవో రామ కృష్ణ రాజ్, ఎస్సారెస్పీ ఏఈలు తిరుపతి పాల్గొన్నారు.

ఎంఈవో పోస్టులు భర్తీ చేయాలి

తపస్ జిల్లా అధ్యక్షుడు భోనగిరి దేవయ్య



మాట్లాడుతున్న భోనగిరి దేవయ్య

జగిత్యాల అర్బన్, సెప్టెంబరు 13: రాష్ట్రంలో దీర్ఘకాలంగా ఖాళీగా ఉన్న ఎం ఈ వో పోస్టులను ప్రమోషన్ల ద్వారా వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) జిల్లా అధ్యక్షుడు భోనగిరి దేవయ్య రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జగిత్యాల అర్బన్‌లో పలు పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులను కలసి సంఘ సభ్యత్వం నమోదు చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలికంగా ఖాళీగా ఉన్న ఎంఈవో పోస్టులతో పాటు, డిప్యూటీ డీఈవో, జూనియర్ లెక్చరర్, డైట్ లెక్చరర్ పోస్టులు కూడా భర్తీ చేయాలన్నారు. రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇప్పటివరకు ప్రభుత్వం ఐదు డీఏలను పెండింగ్‌లో ఉంచిందని వెంటనే వాటిని మంజూరు చేయాలని కోరారు. అలాగే పే రివిజన్ కమిషన్ రిపోర్ట్ తెప్పించి రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు పే స్కేల్ పెంచాలని డిమాండ్ చేశారు. 317 జీవో ఉపాధ్యాయులను వెంటనే తమ జిల్లాలకు పంపాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయ పోస్టులను మంజూరు చేసి బీఎడ్, డీఎడ్ చేసిన సెకండరీ గ్రేడ్ వారితో కామన్ సీనియరిటీతో భర్తీ చేయాలని ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల బాధ్యులు ప్రవీణ్‌రావు, సురేందర్, రాజేందర్ తదితరులున్నారు.

ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

రాయికల్, సెప్టెంబరు 13: గ్రామ పంచాయతీ రెండవ సాధారణ ఎన్నికల కోసం మండలంలోని 32 గ్రామ పంచాయతీల్లో 276 వార్డులవారీగా ముసాయిదా ఓటర్ల జాబితాను అధికారులు విడుదల చేశారు. ఈ ముసాయిదా జాబితా ప్రతులను ఎంపీడీవో కార్యాలయ నోటీసు బోర్డులపై ప్రచురించారు. గ్రామ పంచాయ తీవారీగా ఓటర్ల జాబితా విషయంలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే 14వ తేదీ నుంచి 21వ తేదీ వరకు గ్రామ పంచాయతీల్లోగాని, ఎంపీడీవో కార్యాలయంలోగానీ వ్రాతపూర్వకంగా అభ్యంతరాలు సమర్పిస్తే పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, జిల్లా సహాయ ఎన్నికల అధికారి చిరంజీవి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మపురి: ధర్మపురి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నోటీస్ బోర్డుపై జిల్లా సహాయ ఎన్నికల అధికారి, ఎంపీడీవో రవీందర్ గ్రామపంచాయతీ వార్డు ముసాయిదా ఓటర్ల జాబితాను శుక్రవారం అంటించారు. మండలంలోని 25 గ్రామపంచాయితీల వార్డు వారి ము సాయిదా ఓటర్ల జాబితాను గ్రామపంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయ నోటీస్ బోర్డులపై అంటించారు. ధర్మపురి ఎంపీవో నరేష్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అజయ్‌కుమార్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ మహేష్ పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్ : గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో కీలకమైన ఓటరు జాబితా ముసాయిదాను గ్రామాల్లో ప్రచురించారు. శుక్ర వారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంతో పాటు గ్రామ పంచాయతీ కార్యాలయాలు, వార్డుల వారీగా ఓటరు జాబితాను ప్రదర్శించారు. 23 గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా ఓటర్ల జాబితాను తయారు చేసి ఆయా గ్రామ పంచాయతీల నోటీస్ బోర్డులు, వార్డుల్లో ఉంచారు.

మల్యాల: గ్రామ పంచాయితీ సాధరణ ఎన్నికల్లో భాగంగా రుపొందించిన ముసాయిదా ఓటర్ జాబితాను అధికారులు శుక్రవారం ప్రదర్శించారు. మండలంలోని 19 గ్రామాల్లో జాబితాను ప్రదర్శించారు. ఎంపీడీవో స్వాతి, ఎంపీవో ప్రవీన్, ప్రత్యేక అధికారులు, పాల్గొన్నారు.

పెగడపల్లి : మండలంలోని 23 గ్రామాలకు చెందిన గ్రామ పంచాయతీ వార్డుల వారీగా ఓటరు జాబితాను ఎంపీడీవో ఎ.శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం విడుదల చేశారు. మండలంలోని 23 గ్రామాలలో 18162 మంది మహిళా ఓటర్లు, 17080 మంది పురుష ఓటర్లు మొత్తంగా 35262 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఎంపీవో మహేందర్, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ ఉద్యోగులు ఉన్నారు.



ముసాయిదా ఓటర్ల జాబితా ప్రతులను ప్రచురిస్తున్న అధికారులు

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

CHANGE OF NAME

I, FARIDA PARVEEN, W/O. ABDUL MOHSIN MOHAMMED, H.NO. 5-3-25/1, HAZRI STREET, JAGITYAL. HAVE CHANGED MY NAME AS " FAREEDA PARVEEN "

AJK-15904

CHANGE OF NAME

WE, TADURI MAHESH, S/O. TADURI KOMURAIAH & T. MYSAVVA, R/O. H.NO. 6-33, PANDILLA, HUSNABAD MANDAL, KARIMNAGAR. WE HAVE CHANGED OUR'S NAMES AS " THADURI LAXMAN " S/O. " THADURI KOMURAIAH " & " THADURI MYSAVVA ".

AJK-15905

CHANGE OF NAME

I, JANGILLI SAMPATH, S/O. JANGILLI RAYAMALLU, H.NO. 9-6-195, RAMNAGAR, KARIMNAGAR. HAVE CHANGED MY NAME AS " JANGILI SAMPATH "S/O. " JANGILI RAYAMALLU "

AJK-15906

WANTED

★ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను / పేషెంట్స్ / పిల్లలను చూసుకొనుటకు ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం 25K. క్వాలిఫికేషన్ : ఏదీ డిగ్రీ. ఫోన్ : 8977547749

AJH-002655

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

3 + 2 స్కీం కలదు

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి

కరీంనగర్ :- సెల్ : 9703618691, 99854 10640

జగిత్యాల :- సెల్ : 99854 11262

మెట్‌పల్లి :- సెల్ : 7013142966

వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063

పెద్దపల్లి :- 95509 00238

బొమ్మకల్ ఫ్లైఓవర్ వద్ద రోడ్డు ప్రమాదం

- స్కూల్ పిల్లలకు గాయాలు

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 13: కరీంనగర్ శివారులోని బొమ్మకల్ ఫ్లైఓవర్ వద్ద పెద్దపల్లి వైపు నుంచి కరీంనగర్‌కు వస్తున్న బస్సు, లారీలు ఒకదానికి ఒకటి ఢీకొట్టగా ఆ వెనుకనే వస్తున్న ఆటో ప్రమాదానికి గురైంది. శుక్రవారం ఉదయం రాజీవ్‌రహదారి ఫ్లైఓవర్ వద్ద మొదట లారీని డ్రైవర్ హఠాత్తుగా ఎడమవైపు తిప్పగా ఆ వెనుక ఉన్న బస్సు కూడా ఎడమ వైపు మలుపు తీసుకుంటుండగా వెనుకవస్తున్న ఆటోకు బలంగా తగిలింది. దీంతో ఆటోలో ఉన్న ప్రైవేట్ స్కూల్ ఆరుగురు విద్యార్థుల్లో ముగ్గురు విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. ఆర్టీసీ బస్సులోని ప్రయాణికులు కొందరికి కూడా స్వల్ప గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. రోడ్డుపై మూడు వాహనాలు ఢీకొట్టి నిలిచిపోవటంతో కిలోమీటర్ దూరం వరకు వాహనాలు అరగంట వరకు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి రాకపోకలను క్రమబద్ధీకరించారు.



రోడ్డుపై నిలిచిపోయిన వాహనాలు(ఇన్‌సెట్‌లో ధ్వంసమైన ఆటో)

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

రామడుగు, సెప్టెంబరు 13: మండలంలోని ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. గోపాల్‌రావుపేట గ్రామంలోని ప్రగతి హైస్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థి దండవేణి రామ్‌తేజ్, వెలిశాల గ్రామంలోని సరస్వతి హైస్కూల్‌కి చెందిన 8వ తరగతి విద్యార్థి ముచ్చే చరణ్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 14న హన్మకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఎంపికైన విద్యార్థులను ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు అన్నదానం రాధాకృష్ణ, ఉప్పు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మునిందర్‌రెడ్డి అభినందించారు.

రాష్ట్రస్థాయి జూనియర్ బేస్ బాల్ పోటీలకు..

మానకొండూర్, సెప్టెంబరు 13: రాష్ట్రస్థాయి జూనియర్ బేస్‌బాల్ పోటీలకు మండలంలోని వెల్ది ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక అయ్యారు. నిర్మల్ జిల్లాలో ఈ నెల 14 నుంచి 16వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో బాలికల విభాగంలో తనుజ, లాస్య, హాసిని, సహస్ర, తనసి, సమీర, బాలుర విభాగంలో రాంచరణ్, సాయిచరణ్, రుత్విక్, ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ శ్రీనివాస్, పీఈటీ ఎండీ యూనిస్‌పాషాతెలిపారు. వీరి ఎంపికపై ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

ఎన్‌టీపీసీలో ఎల్‌పీజీ ట్యాంకర్ బోల్తా

- త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

జ్యోతినగర్, సెప్టెంబరు 13: రామగుండం తహసీల్దార్ కార్యాలయం సమీప రాజీవ్ రహదారిపై శుక్రవారం ఎల్‌పీజీ ట్యాంకర్ బోల్తాపడింది. హైదరాబాద్ నుంచి నాగ్‌పూర్‌కు ఎల్‌పీజీ గ్యాస్‌ను తరలిస్తున్న ట్యాంకర్ అదుపు తప్పి బోల్తాకొట్టింది. అయితే ట్యాంకర్‌లోని గ్యాస్ లీక్ కాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని అత్యంత జాగ్రత్తగా జేసీబీతో ట్యాంకర్‌ను పైకి లేపారు. ఎలాంటి అగ్ని ప్రమాదం జరగకుండా అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు కృషి చేయడంతో ప్రమాదం తప్పింది.

పోగొట్టుకున్న పర్సు అప్పగింత

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 13: కరీంనగర్‌లోని మార్కెట్ ఏరియాలో శుక్రవారం ఉదయం దోనపాటి అనుష అనే మహిళ తన పర్సు పోగొట్టుకోగా ఆ పర్సు తోటపల్లికి చెందిన సంతోష్ అనే వ్యక్తికి దొరికింది. సంతోష్ నిజాయితీగా ఆ పర్సును కరీంనగర్ ఒకటో ఠాణా పోలీసులకు అప్పగిం చాడు. పోలీసులు పర్సులో ఉన్న ఆధార్ కార్డుతో అనుషకు సమాచారం అందించారు. అనూష భర్త రమణారెడ్డిని ఠాణాకు పిలిచి పర్సును అప్ప గించారు. పర్సులో 1,500 రూపాయలతో పాటు ఆధార్ కార్డు, పాన్ కార్డులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.


సినిమా వార్తల కోసం www.andhrajyothy.comను క్లిక్ చేయండి



MYTHRI THEATRES విమల్ 70 - బాలానగర్ 11.40,2.50,7.00,10.15
64 Channel Dolby Atmos 4k Laser Projection Centrally Air Conditioned
సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
MYTHRI MOVIE DISTRIBUTORS LLP




సప్తగిరి 70- ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ 70 ఎంఎం - సికింద్రాబాద్ | రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | రామకృష్ణ 70 ఎంఎం - అబిడ్స్ | లక్ష్మీ కళామందిర్ 70 - అల్వాల్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP



సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | ఇంద్ర వెంకటరమణ - కాచిగూడ
తారకరామ 70ఎంఎం - కాచిగూడ | రామకృష్ణ 35ఎంఎం ఎ/సి - అబిడ్స్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఈనెల 20న బ్రహ్మాండమైన విడుదల


NTR CINEMAS 9030161717



శాంతి 70 - నారాయణగూడ 11.00,6.00
శ్రీ రమణ 35- అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
GLOBAL CINEMAS RELEASE

3వ వారం

సుదర్శన్ 35 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.15,2.30,6.15,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
GLOBAL CINEMAS RELEASE

ఈనెల 20న బ్రహ్మాండమైన విడుదల


SKML MOTION PICTURES 9299992173



దేవి 70- ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
అంజలి - సికింద్రాబాద్ 11.15,2.15 | మహాలక్ష్మి - కొత్తపేట 2.30,9.45 | వెంకటేశ్వర 70 - గుడిమల్కాపూర్ 11.00,2.00,6.00,9.00
సర్గమ్ 70 - అల్వాల్ 11.30,2.30,6.30,9.30 | కృష్ణ 70- అలియాబాద్ 11.15,2.15,6.15,9.15 | శ్రీ వెంకటేశ్వర సినిమాస్ - అలియాబాద్ 11.00,2.30,6.00,9.30
SRI VIJAYA FILMS

విజయవంతమైన 2వ వారం


శాంతి 70 - నారాయణగూడ 2.00,9.00
GLOBAL CINEMAS RELEASE

కొండగట్టులో తలనీలాల టెండర్లు మళ్లీ వాయిదా


కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, టెండర్‌దారులు

మల్యాల, సెప్టెంబరు 13: కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం పరి ధిలో తలానీలా పోగు చేసుకునేందుకు గాను అధికారులు హైదరాబాద్‌లోని దేవాదాయ కమిషనర్ కార్యలయంలో ఈ-టెండర్, సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించగా మళ్లీ వాయిదా పడింది. ఇప్పటికే రెండు సార్లు టెండర్లు నిర్వహించగా తగిన వేలం రాకపోవడంతో వేలం వాయిదా వేసిన అధికారులు మూ డో సారి శుక్రవారం నిర్వహించారు. ఇందులో పది మంది టెండర్ దారు లు పాల్గొన్నారు. అయినప్పటికీ సరైన పాట రానందున వేలం వాయిదా వేస్తున్నట్లు ఈవో రామకృష్ణరావు తెలిపారు. ఏడాది కాలపరిమితికి గాను మొదటి సారి నిర్వహించిన వేలంలో రూ.కోటి 62లక్షల 1116 హెచ్చు పాట రాగ ఈ సారి అక్కడి నుంచే వేలం ప్రారంభించారు. అయినప్పటికీ రూ1.68కోట్లు మాత్రమే పలికింది. దీంతో వాయిదా వేసిన అధికారులు మళ్లీ ఈ నెల 30న టెండర్లు నిర్వహిస్తామని ప్రక టించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో అంజయ్య, పర్యవే క్షకులు చంద్ర శేఖర్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. టెండర్‌దారులు కుమ్మక్కు అవడంతోనే వేలం పెరగడం లేదని తెలుస్తోంది.

ఎన్నో వెతలు.. కథలుగా అక్షర రూపం

» కరీంనగర్ కథల సంకలనం
» నేడు రంగినేని ట్రస్ట్‌లో ఆవిష్కరణ



కరీంనగర్ కథల సంపుటి

(ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల)

కథా రచనలు ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొస్తాయి. లేదా కాసేపు యాతన మరిచి ఆహ్లాదప రిచే విధంగా మనస్సును తేలిక పరుస్తాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని నక్సల్ బరి, శ్రీకాకుళం, గోదావరి ప్రతిఘటన, రైతాంగా పోరాటాల నుంచి పుట్టిన కథలు ఇప్పటికీ చదివి స్తున్నాయి. ప్రశ్నించే తత్వాన్ని ఇస్తున్నాయి. కొంత కాలంగా కథా రచనల్లో స్తబ్ధత నెలకొందని చెప్పవచ్చు. ఈ పరిస్థితుల్లో 63 కథలతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన తొలితరం, మలితరం రచయితల నుంచి మొదలుకొని ఈ తరం యువ రచయితల వరకు అందించిన కథలను పోగు చేసి 'కరీంనగర్ కథలు' పేరుతో సంకలనాన్ని తీసుకొచ్చారు. తెలంగాణ పరిస్థితులను అద్దంపట్టే విధంగా రాసిన కథలే కేంద్ర బిందువుగా కనిపిస్తాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కథకులతో వెల్లడవుతున్న కథల సంపుటిని శనివారం సిరిసిల్లలోని రంగినేని ట్రస్ట్‌లో ఆవిష్కరించనున్నారు. రంగినేని ఎల్లమ్మ పురస్కార కమిటీ చైర్మన్ రంగినేని మోహన్‌రావు అధ్యక్షతన జరిగే ఆవిష్కరణోత్సవంలో కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు సలహా మండలి కన్వీనర్ ఆచార్య సి.మృణాళిని విశిష్ట అతిధిగా ఆచార్య సి. కాశీం హాజరుకానున్నారు.

- మరోసారి సాహిత్య అభిమానుల ముందుకు..

కరీంనగర్ కథలు ప్రముఖ రచయితలు జూకంటి జగన్నాథం, డాక్టర్ నలిమెల భాస్కర్, పెద్దింటి అశోక్ కుమార్, డాక్టర్ పత్తిపాక మోహన్, మద్దికుంట లక్ష్మణ్, గరిపెల్లి అశోక్ సంపాదకవర్గంలో మరోసారి సాహిత్య అభిమానుల ముందు కొచ్చాయి. కథ సంకలనాన్ని, సాహిత్యాన్ని ప్రొత్సహించి ముందుకు నడిపించే రంగినేని సుజాత మోహన్‌రావు ఎడ్యుకేషనల్, చారిటెబుల్ ట్రస్ట్ చైర్మన్ రంగినేని మోహన్‌రావు ఆర్థిక సహకారం అందించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మానేరు, మూలవాగు, గోదావరి తీరాల నుంచి ఎంతో మంది కవులు, కథకులు వచ్చారు. వారి కథలను ఎంపిక చేసి సంకలనంగా తేవడం సవాలుగానే చెప్పుకోవచ్చు. కాగా కరీంనగర్ కథల పేరుతో వచ్చిన సంపుటిలో కథలు దొరల గడీల నుంచి గ్రామాల్లో సాగిన సంఘర్షణలు, పోరాల జ్ఞాపకాలను మరోసారి పలకరిస్తున్నాయి. తొలి కథకుల్లో ఒకరైన అవునూర్ వేణుగోపాల్‌రావు, జి.రాములు, ప్రధాని పీవీ నరసింహారావు నుంచి అల్లం రాజయ్య, సాహూ, చెన్నమ నేని రాజేశ్వర్‌రావు, చెన్నమనేని విద్యాసాగర్‌రావు, ముప్పాళ్ల లక్ష్మణ్‌రావు, నలిమెల భాస్కర్, జూకంటి జగన్నాథం, సాధన, బీఎస్ రాములు, జింబో, తుమ్మేటి రఘోత్తమరెడ్డి, పెద్దింటి అశోక్‌కుమార్, డాక్టర్ విజయమోహన్‌రెడ్డి, సురమౌళి, మచ్చ ప్రభాకర్, చైతన్య ప్రకాష్, అల్లం వీరయ్య, కేవీ నరేందర్, కాలువ మల్లయ్య, జయధర్ తిరుమలరావు, వెల్దండి శ్రీధర్, నూతన్, నల్ల ఆదిరెడ్డి, మిత్ర, చెన్నమనేని హనుమంతరావు, ఆడెపు లక్ష్మణ్, ఇలా అనేక మంది కథలను పొందుపరిచారు.

ఏజెన్సీకి కొండగట్టు మాస్టర్‌ప్లాన్ తయారీ

- తీర్మానం చేసిన కమిటీ - హైదరాబాద్‌లో సభ్యుల సమావేశం


సమావేశంలో పాల్గొన్న అధికారులు తదితరులు

మల్యాల, సెప్టెంబరు 13: కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం మాస్టర్‌ప్లాన్ ఏజెన్సీ ద్వారా రూపొందించడానికి నిర్ణయించారు. ఇందుకు గాను అవసరమైన ఏజెన్సీ నియామకానికి మాస్టర్‌ప్లాన్ కమిటీ సభ్యులు తీర్మానం చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లో కమిటీ సభ్యులు దేవాదాయ కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం సమావేశం అయ్యారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో మాస్టర్‌ప్లాన్ తయారీని ఏజెన్సీకి అప్పగించాలని నిర్ణయించగా అందుకు గాను ఈ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా చర్యలు తీసుకుంటామని ఈవో రామకృష్ణరావు తెలిపారు. ఏజెన్సీలు రూపొందించిన మాస్టర్‌ప్లాన్ పరిశీలించి అందుకు తగిన చర్యలు చేపట్టడానికి ఏకగ్రీవంగా తీర్మానం చేశామని తెలిపారు. సమావేశంలో కమిటీ సభ్యులు ఎండోమెంట్ సీఈ, అడిషనల్ కమిషనర్, ఎస్ఈ, స్థపతి, ఈఈ, వేములవాడ దేవస్థానం ఈఈ, కొండగట్టు ఈవో రామకృష్ణరావు, ప్రధానార్చకులు జితేంద్రప్రసాద్‌లతో పాటు ఆలయ అధికారులు అంజయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీలకు అవకాశం కల్పించాలి

సుభాష్‌నగర్, సెప్టెంబరు 13: ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీలకు అవకాశం కల్పించాలని బహుజన సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మారంపెల్లి లక్ష్మీనారాయణ కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీలకు రాజకీయంగా అవకాశం కల్పిస్తే ప్రజలకు సేవలందిస్తారని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి మీసాల ధన్‌రాజ్, జిల్లా కార్యదర్శి లింగంపల్లి లక్ష్మణ్, హస్తపురం రాజయ్య, అక్కపెల్లి మల్లేశం, చింతల రమేశ్, చింతల చిరంజీవి, హస్తపురం రమేశ్, గాలి అనిల్, నాగి అశోక్‌కుమార్, గుర్రాల రవీందర్, బెజ్జంకి చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంసాగర్‌కు కొనసాగుతున్న ఇన్‌ఫ్లో

జగిత్యాల, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి శుక్రవారం ఇన్ ఫ్లో కొనసాగింది. ఎస్సారెస్పీలోకి 28,465 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులో ప్రస్తుతం 80.501 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మిషన్ భగీరథ, సాగు నీటి కాలువలు, ఇతర అవసరాలకు 28,465 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

మధ్యాహ్న భోజనంలో నీళ్ల చారు

- కడుపు నిండా తినని విద్యార్థులు

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 13: ఎల్లారెడ్డిపేట మండలం అక్కపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యా ర్థులు ఆర్థకాలితో అలమటించారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు నీళ్ల చారు వడ్డించడంతో పిల్లలు కడుపు నిండా తినలేకపోయాడరు. ఆకలితో మధ్యాహ్నం 2.30 గంటలకు ఆకలి అవుతోందని, ఇంటికి పంపించాలంటూ సుమారు 30 మంది పిల్లలు తరగతి గదుల్లో ఏడవడం ప్రారంభించారు. గమనించిన హెచ్‌ఎం లింబయ్య ఏడుస్తున్న విద్యార్థులను ఇంటికి పంపించారు. ఇళ్లకు చేరుకున్న పిల్లలు భోజనం చేసి తిరిగి పాఠశాలకు వచ్చారు. విషయం తెలిసిన తల్లిదండ్రులు మధ్యాహ్న భోజనం నిర్వాహకులు, ఉపాధ్యాయుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై హెచ్‌ఎం లింబయ్యను వివరణ కోరగా మధ్యాహ్న భోజన నిర్వాహకులు విద్యార్థులకు సరిపడ పప్పు వండకపోడంతో సమస్య తలెత్తిందని పేర్కొన్నారు. పిల్లలు ఆకలితో ఏడిస్తే వారి ఇళ్లకు పంపించామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చూస్తామని వివరించారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 13: కొత్తపల్లి మండలం రేకుర్తిలోని శివారులోని ప్రభుత్వ వైద్య కళాశాల సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమా దంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుప త్రిలోని మార్చ్యురీ గదిలో భద్రపరి చామని పోలీసులు తెలిపారు. మృతుడిని గుర్తించినవారు. 9494490268నంబరకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

జాతీయ విపత్తు కింద 10వేల కోట్లు కేటాయించాలి

» గత ప్రభుత్వం తీరు వల్లే నేడు వీధుల్లోకి రాజకీయాలు » సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు


మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

పెద్దపల్లి రూరల్, సెప్టెంబరు 13: కొన్ని రోజుల క్రితం రాష్ట్రంలో వచ్చిన వరదల వల్ల వేల ఎకరాల పంట నష్టం వాటిల్లిందని, దానికి జాతీయ విపత్తు కింద 10 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పెద్దబొంకూరులో సీపీఐ పార్టీ కార్యవర్గ సభ్యులు కలవేన శంకర్ తండ్రి సమ్మయ్య ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పరామర్శించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధినేత అధికారంలో ఉన్నప్పుడు ఇతర పార్టీల ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకొని రాజకీయాలను దిగజార్చారని దీని వల్ల రాజకీయాలన్ని అసెంబ్లీలో ఉండలా.. వీధుల్లోకి వచ్చాయన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలు అసెంబ్లీలో సమస్యలను ప్రస్తావించాల్సింది పోయి ఏకంగా రోడ్లపైనే దమ్ముందా.. చూసుకుందామా అంటూ అసభ్యపదజాలంతో దుర్భషలాడుకుంటున్నారన్నారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీల సవాళ్లను చూస్తే రాజకీయం అంటే ఎంత దిగజారిందో అర్థమవుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కౌశిక్‌రెడ్డి కూడా ఇతర పార్టీల నుండి బిఆర్ఎస్‌లో చేరారని, దానిని మర్చిపోవద్దన్నారు. వేరే పార్టీతో ఎమ్మెల్యేగా గెలిచి ఇతర పార్టీలో చేరే ముందు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని, లేకుంటే అలా చేరిన వారికోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలన్నారు.

వీధుల్లో సవాల్‌లు వేసుకునేకంటే కోర్టుల ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. ఎమ్మెల్యేల ఫిరాయింపుల పట్ల సీపీఐ పార్టీ పూర్తిగా ఖండిస్తుందన్నారు. నక్సలైట్ల పట్ల బిజేపి మంత్రులు అసభ్య కరంగా మాట్లాడుతున్నారని వారు కూడా భారతదేశంలో ఉన్నారని వారికి కూడా దేశభక్తి ఉందన్నారు. అలాంటి వారిని చంపేస్తామని హెచ్చరించడం సబబు కాదన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా దేశంలో నక్సలిజాన్ని తూడ్చి ఎదుతానని వ్యాఖ్యానించడం, ఆ స్థాయిలో ఉండి అలాగే సంబోధించడం సరైంది కాదన్నారు. దేశ హోం శాఖ మంత్రి అమిత్‌షా మార్చి 2026 వరకు దేశంలో మావోయిస్టులు అనే మాట లేకుండా చంపేస్తామని చెప్పడం హేయమైనా చర్య అని మావోయిస్టులకు కూడా దేశం పట్ల గౌరవం, భక్తి ఉందని అన్నారు. ఈ మధ్యన నడుస్తున్న హైడ్రా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయడానికి మొట్టమొదటి సారిగా ఈ ప్రభుత్వానికి కమ్యూనిస్టు పార్టీ మద్ధతు పలికిందన్నారు. నాలా, చెరువులు, కుంటల్లో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు కబ్జాలు చేసి అపార్ట్‌మెం ట్‌లు, పెద్ద పెద్ద విల్లాస్‌లు నిర్మించారని, దీంతో హైదరా బాద్‌లో వర్షాలు కురిసినప్పడల్లా ఇళ్లు, నాలాలు నిండి జలదిగ్బంధమవుతుందన్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని గుర్తు చేశారు. హైడ్రా అందరికి వర్తిం చాలని , పేద ప్రజల ఆ స్థలాల్లో ఇళ్లు కట్టుకుంటే వారికి ప్రత్యామ్నాయంగా చూపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, మర్రి వెంకటస్వామి, పెద్దపల్లి సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, గౌతం గోవర్ధన్, బాలసాని లెనిన్, కోయ్యాడ సృజన్‌కుమార్, మునీర్, సమ్మయ్య, అరెపల్లి మానస్‌కుమార్, చంద్రగిరి ఉదయ్‌కుమార్, కల్లెపల్లి నవీన్‌లతో పాటు పలువురు ఉన్నారు.

డాక్టర్‌పై దాడి చేసిన వ్యక్తి అరెస్టు


డాక్టర్‌పై దాడి చేసిన వ్యక్తి అరెస్టు చూపుతున్న పోలీసులు

పెద్దపల్లి టౌన్, సెప్టెంబరు 13: డాక్టర్, నర్సు నిర్లక్ష్యంగా వైద్యం అందించిన కారణంగానే తన కూతురు చనిపోయిందనే కోపంతో డాక్టర్ కొక్కుల రాజేష్‌పై కత్తితో దాడిచేసి గాయపరిచిన వ్యక్తిని పోలీసులు శుక్రవారం రాత్రి అరెస్టు చేశారు. పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మన్ రావు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి పట్టణం చింతలవాడకు చెందిన ఎండీ ఖదీర్ హుస్సేన్ పండ్ల వ్యాపారం చేసుకుని జీవిస్తున్నాడు. అతడి చిన్న కూతురు 7 నెలల అబిహ నంజు అనారోగ్యానికి గురి కావడంతో ఈనెల 8వ తేదీన పట్టణంలో గల సిద్ధార్థ హాస్పిటల్ చేర్పించాడు. 10వ తేదీన డాక్టర్ డిశ్చార్జి చేయడంతో ఇంటికి వెళ్లారు. 12వ తేదీన ఉదయం పాపకు ఇంజక్షన్ ఇప్పించేందుకు రాగా, డాక్టర్, నర్సు ఇద్దరు కలిసి ఇంజెక్షన్ ఇచ్చారు. ఆ వెంటనే అబిహ నంజు ఆరోగ్యం విషమించడంతో మెరుగైన వైద్యం కోసం డాక్టర్ సూచన మేరకు కరీంనగర్‌లోని స్వర్ణ ఆసుపత్రికి తరలించారు. మధ్యాహ్నం 3:30 గంటలకు పాప మరణించింది. డాక్టర్, నర్సు నిర్లక్ష్యం కారణంగానే ఖదీర్ డాక్టర్‌పై కత్తితో దాడి చేసి గాయపరిచాడని తెలిపారు. ఖదీర్‌పై సెక్షన్ 109(1), 329(1), 324(5) రెడ్ విత్ 3(5) బీఎన్ఎస్ అండ్ సెక్షన్ 8(2) కింద అతడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామని ఎస్ఐ తెలిపారు.

దొంగతనం కేసులో ఒకరి రిమాండ్


వివరాలు వెల్లడిస్తున్న సీఐ శ్రీనివాస్‌గౌడ్

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 13: రెండు రోజుల కిందట ఇంటి యజమాని తన కుటుంబ సభ్యులతో కలిసి వేరే గ్రామానికి వెళ్లడంతో పని మనిషి దొంగ బుద్ధి చూపాడు. సుమారు రూ.5 లక్షల విలువైన బంగారు ఆభరణాన్ని ఎత్తుకెళ్లాడు. దొంగను పోలీసులు 24 గంటల్లో పట్టుకొని రిమాండ్ తరలించారు. ఎల్లారెడ్డిపేట సర్కిల్ కార్యాలయంలో రూరల్ సీఐ శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం వివరాలు వెల్లడించారు. ఎల్లారెడ్డిపేట సర్కిల్ పరిధిలోని గంభీరావుపేట మండలం నర్మాలలోని పురం గోవర్ధన్‌రావు ఇంటిలో ఈ నెల 12న చోరీ జరిగింది. ఎస్ఐ రామ్మోహన్ ఆధ్వర్యంలోని పోలీసులు రంగంలోకి దిగి ఇంటిలోని బీరువా, చుట్టు పక్కల పరిశీలించారు. పని మనిషిపై అనుమానం రావడంతో అదే గ్రామానికి చెందిన కర్రోళ్ల నర్సింలును అదుపులోకి తీసుకుని విచారించారు. బంగారు ఆభరణాన్ని దొంగిలించానని అంగీకరించాడు. నిందితుడి వద్ద నుంచి 66 గ్రాముల బంగారు ఆభరణాన్ని స్వాధీనం చేసుకున్నారు. పని మనిషి కర్రోళ్ల నర్సింలును అరెస్ట్ చేశారు. దొంగతనం కేసును 24 గంటల్లో ఛేదించిన ఎస్ఐ రామ్మోహన్, సిబ్బందిని సీఐ శ్రీనివాస్‌గౌడ్ అభినందించారు.

70 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత


అధికారులు స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం

మల్యాల, సెప్టెంబరు 13: అక్రమంగా నిల్వ ఉంచిన 70 క్వింటాళ్ల రేషన్‌బియ్యంను అధికారులు పట్టుకున్నారు. దిగువ కొండగట్టులో పెద్దమ్మవాళ్ల కాలనీలో బియ్యం పట్టుకొని సివిల్‌సప్లై గోదాంకు తరలించారు. దాడిలో సివిల్‌సప్లై డీటీ శ్రీనివాస్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ స్వామి, ఎస్సై నరేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జ్వరంతో మాజీ సర్పంచ్ మృతి


మమత(ఫైల్

జగిత్యాలరూరల్, సెప్టెంబరు 13: జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ తాజామాజీ సర్పంచ్ అంకం మమత(35) శుక్రవారం జ్వరంతో మృతి చెందారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మమత మూడు రోజులుగా జ్వరంతో బాధపడుతుతోంది. కుటుంబ సభ్యులు ఆమెను జగిత్యాలలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. పరిస్థితి విషమించడంతో అక్కడి వైద్యుల సూచన మేరకు ఆమెను కరీంగనర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్రవారం మృతి చెందింది. 2019-2024 వరకు జాబితాపూర్ సర్పంచ్‌గా గ్రామానికి సేవలు అందిం చారు. అతి పిన్న వయస్సులో జ్వరంతో జాబి తాపూర్ మాజీ సర్పంచ్ మమత మృతిచెందడం చాలా బాధకరమని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మమత కుటుంబసభ్యులను ఎమ్మెల్యేతో పాటు జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత వేర్వేరుగా పరామర్శించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం


రాజు(ఫైల్)

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 13: ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేట శివారులో శుక్రవారం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో గంభీరావుపేట మండలం నర్మాలకు చెందిన దానబోయిన రాజు (45) అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేటకు చెందిన హనుమ పెద్ద పోచయ్య తీవ్రంగా గాయపడ్డాడు. రాజు తన ద్విచక్రవాహనంపై స్వగ్రామం నుంచి కోరుట్లపేట మీదుగా గొల్లపల్లి వైపునకు వస్తున్నాడు. కోరుట్లపేట వాసి పెద్దపోచయ్య తన బైక్‌పై పొలం వద్దకు వెళ్లి వస్తున్నాడు. రెండు వాహనాలు ఎదురెదురుగా అతి వేగంగా ఢీకొన్నాయి. రాజు అక్కడికక్కడే మృతి చెందాడు. గాయపిన పోచయ్యను 108 వాహనంలో మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఉపాధ్యాయుడికి తీవ్ర గాయాలు

సైదాపూర్, సెప్టెంబరు 13: సైదాపూర్ మండలంలోని సోమారం చౌరస్తా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో సమ్మయ్య అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సమ్మయ్య ఉద్యోగరీత్యా బైక్‌పై మరో ఉపాధ్యా యుడితో కలిసి మొలంగూర్ నుంచి ఆకునూర్ పాఠశాలకు వస్తున్నాడు. ఆర్టీసీ బస్సు సైదాపూర్ నుంచి సోమారం మోడల్ స్కూల్‌కు వెళ్తుంది. ఈ క్రమంలో సోమారం క్రాసింగ్ వద్ద బస్సు, బైక్ ఒకదానికొకటి ఢీకొన్నాయి. సమ్మయ్యకు తీవ్రగాయాలు కాగా హుజూరాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమ్మయ్య ఆకునూర్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యా యుడిగా పనిచేస్తున్నాడు.

ఒకరి రిమాండ్

ఇల్లంతకుంట, సెప్టెంబరు 13: మండలంలోని పొత్తూరు గ్రామానికి చెందిన బండారి శంకరయ్య ఇంట్లో నుంచి విలువైన పత్రాలు ఎత్తుకెళ్లిన బండారి పర్శరాములును రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. చంద్రయ్య ఇంటికి తాళం వేసి కరీంనగర్ వెళ్లాడు. శుక్రవారం ఇంటికి వచ్చి చూడగా తాళం పగటగొట్టి ఉంది. బంగారు, వెండి వస్తువులతోపాటు భూమిపత్రాలు, ఇతర డాక్యుమెంట్స్ చోరీకి గురయ్యాయి. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు, విచారణ చేపట్టగా పొత్తూరు వంతెన సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న అదే గ్రామానికి చెందిన పర్శరాములును అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించాడు. కొంతకాలంగా ఇద్దరి మధ్య భూవివాదం కొనసాగుతున్నట్లు ఎస్సై తెలిపారు.

క్రైం వార్తలు

గిరిజన పాఠశాల పీఈటీపై కేసు

తంగళ్లపల్లి, సెప్టెంబరు 13: తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ శివారులోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల పీఈ టీ జ్యోత్స్నపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. పాఠశాలలోని విద్యార్థులను పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతోపాటు, శారీరకంగా హింసించినందుకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. పీఈటీని విధుల్లో నుంచి తొలగించారని తెలిపారు.

ఉపాధ్యాయులపై కేసు నమోదు

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబరు 13: మండలంలోని తారుపెల్లిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. పాఠశాలలో చదువుకుంటున్న బాలికలపై ఇద్దరు ఉపాధ్యాయులు సదానందం, అబ్దుల్ ఖాద్రి అసభ్యంగా ప్రవర్తించారంటూ వారి కుటుంబ సభ్యులు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

హత్యాయత్నం కేసులో జరిమానా

వేములవాడ, సెప్టెంబరు 13: చర్చి పాదర్‌పై హత్యాయత్నం కేసులో 18 మందికి న్యాయస్థానం జరిమానా విధించినట్లు వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2015లో వేములవాడ పట్టణంలోని మార్కండేయనగర్ సమీపంలో చర్చి ఫాదర్ తిమోతిని తొలగించి బ్రదర్ సువర్ణపాల్‌ను పాదర్‌గా నియమించిన సందర్భంలో పాదర్ తిమోతి మరో 17 మందితో చర్చిలోకి ప్రవేశించి ఫాదర్ సువర్ణపాల్ పై హత్యాయత్నం చేసినట్లు కేసు నమోదైంది. ఈ కేసుపై విచారణ జరిపిన న్యాయమూర్తి రాధికా జైస్వాల్ ఒక్కొక్కరికి పదివేల రూపాయల జరిమానా విధించినట్లు సీఐ వివరించారు.

విద్యుత్ మోటార్ల వైర్ల దొంగతనం

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబరు 13: మండలంలోని పెద్దరాతుపల్లి గ్రామ శివారులోని మానేరు పరివాహక ప్రాంత రైతుల విద్యుత్ మోటార్లకు సంబంధించిన కాపర్ వైర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు గురువారం రాత్రి ఎత్తుకెళ్లినట్లు ఆ గ్రామ రైతులు తెలిపారు. శుక్రవారం వ్యవసాయ విద్యుత్ మోటార్ల వద్దకు వెళ్లి చూడగా సుమారు 20 మంది రైతుల స్టార్టర్ నుండి విద్యుత్ మోటార్ వచ్చే కాపర్ వైర్‌ను దొంగిలించినట్లు పేర్కొన్నారు. సుమారు రూ.70వేల వరకు నష్టం జరిగినట్లు రైతులు సలీం లక్కాకుల రమేష్, బొజ్జం రాజయ్య, లక్కాకుల సదయ్య, తోట రవి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు.

ఉపాధ్యాయులపై ఇన్‌చార్జి డీఈవో విచారణ


విచారణ జరుపుతున్న ఇన్‌చార్జి డీఈవో జనార్దన్‌రావు

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబరు 13: మండలంలోని తారుపల్లి గ్రామంలో ఇద్దరు ఉపాధ్యాయులు ఆ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న బాలికలను వేధించడంపై ఇన్‌చార్జి డీఈవో జనార్దన్‌రావు శుక్రవారం విచారణ చేపట్టారు. తారుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న బాలికల పట్ల ఇద్దరు ఉపాధ్యాయులు అసభ్యంగా ప్రవర్తించిన విషయం విధితమే. అసభ్య ప్రవర్తన పట్ల బాలికల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు దేహశుద్ధి చేశారు. ఈ సంఘటనపై స్పందించిన ఇన్‌చార్జి డీఈవో తారుపల్లి ఉన్నత పాఠశాలల పాఠశాలలోని ఉపాధ్యాయులను, విద్యార్థులను వేరువేరుగా అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులపై విచారణ అనంతరం నివేదిక తయారు చేసి సంబంధితపై అధికారులకు ఈ నివేదికను అందజేయనున్నట్లు ఇన్‌చార్జి డీఈవో జనార్దన్‌రావు తెలిపారు.

ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

● కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి నర్సింగరావు

కోరుట్ల, సెప్టెంబరు 13 : వినాయకుని నవరాత్రోత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆది దేవునికి చక్కగా పూజలు చేసి సమాజ క్షేమాన్ని యువత కోరుకోవాలని సూచించారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కోరారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

మెట్‌పల్లి రూరల్, సెప్టెంబరు, 14 : మండలంలోని బండలింగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు చెందని విద్యార్థి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు జితేందర్ తెలిపారు. ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వహించిన ఖోఖో పోటీల్లో తొమ్మిద తరగతి చదువుతున్న కాసవేని దేవిశ్రీప్రసన్న అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి మహేందర్‌రావు రాష్ట్ర స్థాయిలో ఎంపికైన విద్యార్థిని అభినందించారు. ఈనెల 14, 15 తేదీల్లో హైదరాబాద్‌లోని మౌలాలీలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనడానికి శుక్రవారం దేవిశ్రీప్రసన్న బయలు దేరిందని ఉపాధ్యాయులు తెలిపారు. గ్రామానికి చెందని దేవిశ్రీ ప్రసన్న రాష్ట్ర స్థాయి పోటీలో మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఉపాధ్యాయులు, గ్రామస్థులు, తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు.

ధరణి దరఖాస్తులపై విచారణ జరపాలి

కొడిమ్యాల, సెప్టెంబరు 13 : ధరణి ఆన్‌లైన్ దరఖాస్తులపై రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ జరుపాలని కోరుతూ శుక్రవారం జిల్లా ఆర్‌టీఐ అధ్యక్షుడు అక్కపల్లి రవీందర్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందించినట్లు తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారాలపై ధరణి ద్వారా దరఖాస్తు చేసుకున్న రైతులకు ఎలాంటి సమాచారం లేకుండా విచారణ జరుపకుండా దరఖాస్తులను తిరస్కరిస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. తిరస్కరించిన దరఖాస్తులపై విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయమై కలెక్టర్ విచారణ జరిపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ముగిసిన ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడలు

కొడిమ్యాల, సెప్టెంబరు 13 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడలు శుక్రవారం ముగిసాయి. ముగింపు సమావేశంలో విజేతలకు ఇన్‌చార్జి ఎంఈవో అయిత శ్రీనివాస్ బహుమతులను అందించారు. ఈ నెల 11 నుండి 13 వరకు నిర్వహించిన మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలలో అండర్ 14, 17 బాలబాలికల విభాగాల్లో 216 మంది జిల్లా స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు ఎస్‌జీఎఫ్ చైర్మన్, ఎంఈవో శ్రీనివాస్, ఎస్‌జీఎఫ్ కన్వీనర్ బూట్ల రాజమల్లయ్య వైస్ చైర్‌పర్సన్ విజయేంద్ర తెలిపారు. విజేతలకు బహుమతులను కొడిమ్యాల ఉపాధ్యాయుడు డి. మన్మదరెడ్డి సమకూర్చారు. ఈ సమావేశంలో పీడీలు ఇ. బీరయ్య, శివక్రిష్ణ, అనూప్‌రెడ్డి, జలగంగ, రాజశేఖర్, చంద్రశేఖర్, సీనియర్ క్రీడాకారులు కృష్ణంరాజు, అనిల్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులురాములు, ఆదిరెడ్డి, అంజయ్య, హమీదుల్లాఖాన్, ఆర్, అంజయ్య, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ పాలన నరకయాతనలా ఉంది

జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్

రాయికల్, సెప్టెంబరు 13: రేవంత్ పాలన నరకయాతనలా ఉందని, పోలీసు వ్యవస్థను చేతిలో పెట్టుకుని రేవంత్ రెడ్డి గుండాగిరి చెలాయిస్తున్నారని జడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ అన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడిని ఖండిస్తూ రాయికల్ పట్టణ, మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. కౌశిక్‌రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం హేయబద్ధమైన చర్య అని పేర్కొన్నారు. హరీష్ రావు పిలుపు మేరకు హైదరాబాద్ వెళ్తున్న నాయకులను, కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్టు చేయడం దారుణమని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పట్టణ అధ్యక్షుడు ఎలిగేటి అనిల్ కుమార్, మహిళా అధ్యక్షురాలు స్పందనసాగర్ రావు, కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి, శ్రీరాముల సువర్ణ సత్యనారాయణ, మహేష్ గౌడ్, సాయి కుమార్, మండల సమన్వయ సభ్యులు సురేందర్ నాయక్, మల్లేష్ యాదవ్, వేణు, దొంతి నాగరాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ ఎనుగందుల ఉదయశ్రీ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలి

మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో గంగాధర్

సారంగాపూర్, సెప్టెంబరు, 13: గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో గంగాధర్ అధికారులకు సూచించారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయా శాఖలకు సంబంధించిన వివరాలను అధికారులు సమావేశంలో చదివి వినిపించారు. మండల విద్యుత్ శాఖ అధికారి సతీష్ మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటి కోసం నూతన మీటరు దరఖాస్తులు, గృహ జ్యోతి కోసం ఇంత వరకు దరఖాస్తు చేయని వారు, దరఖాస్తు చేసినా అర్హత పొందలేక పోతున్న వారి వివరాలను పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చొరవ చూపి తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. పలు శాఖ అధికారులు ఈ సమావేశానికి డుమ్మా కొట్టారు. వ్యవసాయ శాఖ అధికారి తిరుపతి నాయక్, ఆయా శాకల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, పీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మహిళలు, చిన్నారుల్లో రక్తహీనత నివారణకు చర్యలు

డీఎంహెచ్‌వో సమీయుద్దీన్

మల్యాల, సెప్టెంబరు 13: అయిదేళ్ల చిన్నారుల్లో లోప పోషణ, గర్భిణులు, బాలింతలలో రక్తహీనత నివారించి చిన్నారుల్లో పోషణ స్థాయి పెంపొందించడానికి వైద్యశాఖ ద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు డీఎం హెచ్‌వో సమీయుద్దీన్ అన్నారు. మల్యాలలోని రైతువేదికలో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణమాసం కార్యక్రమం నిర్వహించారు. డీఎంహెచ్‌వో గర్భిణులు, కిశోరబాలికలుకు ఐఎఫ్ ఏమాత్రలు అందిస్తున్నామని క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. అనంతరం సీమంతం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి, సీడీపీవో వరలక్ష్మీ, సూపర్‌వైజర్‌లు శారద, పవిత్ర, సుధారాణీ, ఉమా, జా నకి, జ్యోతి, మహేశ్వరి, సుభద్ర అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

బేస్‌బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

భీమారం, సెప్టెంబరు 13: మండలంలోని గోవిందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన గంగవేని సంతోష్, కొప్పుల రాంచరణ్, లోలపు రాహుల్‌లు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అష్ఫాక్ హుస్సేన్ తెలిపారు. ఈ నెల 14, 15, 16 తేదీల్లో నిర్మల్ జిల్లాలో జరుగబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు వ్యాయా మ ఉపా ధ్యాయుడు ప్రశాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కరండ్ల మధుకర్, ఎంపీటీసీ నెల్లుట్ల పూర్ణిమప్రభాకర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కవితశోభన్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

వెల్గటూర్: ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఎస్టీయు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగరపు రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం హరి కిరణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం వెల్గటూర్ మండలంలోని వివిధ పాఠశాలను సందర్శించి సభ్యత్వం నమోదు చేశారు. ఎస్టీయూ మండల అధ్యక్షుడు నాగం రమేష్, బంగారి సదానందం, మామి డిపల్లి రవీందర్, చొప్పదండి శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, మునీంధర్ పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ పారదర్శకంగా నిర్వహించాలి

వెల్గటూర్, సెప్టెంబరు 13: మండలంలో మహాత్మ గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 14వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించాలని అంబుడ్స్ పర్సన్ కృష్ణారెడ్డి, జిల్లా విజిలెన్స్ అధికారి చిన్నయ్య, ఎంపీడీవో విజయలక్ష్మి ఆదేశించారు. శుక్రవారం వెల్గటూర్ మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ బృందాలు, ఉపాధి హామీ గ్రామ, మండల స్థాయి సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.



రాయికల్‌లో కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు



ధర్మపురి ఆర్యవైశ్య సత్రం వద్ద వినాయక మండపంలో...



పెగడపల్లిలో అడ్లూరికి వినాయక చిత్రపటం ఇస్తున్న యువకులు



కోరుట్లలో వినాయకుని కళ్యాణం

కుంకుమ పూజలు..అన్నదానాలు

వినాయక నవరాత్రోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. రకరకాల నైవేద్యాలతో స్వామి వారికి ప్రసాదాలు సమర్పించి భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. కుంకుమ పూజల్లోనూ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. నిర్వాహకులు పోటీపడి మరీ భక్తులకు అన్నదానం చేస్తూ వినాయకుడి సేవతో తరిస్తున్నారు. రాత్రి సమయాల్లో కొన్ని మండపాల్లో ప్రత్యేక భజనా కారక్రమాలు చేస్తుండగా మరికొన్ని మండపాల్లో

వైభవంగా గణనాథుడి నవరాత్రోత్సవాలు

మహిళలు ఉత్సాహంగా దాండియా ఆడుతూ ఆకట్టుకుంటున్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు కూడా వినాయక మండపాల వద్ద పూజల్లో పాల్గొంటున్నారు. నవరాత్రి ఉత్సవాలతో జిల్లా అంతటా ఆధ్యాత్మికత వెల్లివిరుస్తోంది.

- ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్



గొల్లపల్లిలో కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు



మెట్‌పల్లిలో వెండి వినాయకుడికి పంచామృతాభిషేకం చేస్తున్న నాయకులు



బాలకిషన్ నగర్‌లో 51రకాల ప్రసాదాలు సమర్పిస్తున్న భక్తులు

బీఆర్ఎస్ కార్యకర్తల ముందస్తు అరెస్టు



బీఆర్ఎస్ కార్యకర్తల అరెస్టు చూపుతున్న ఎస్సై



కథలాపూర్‌లో పోలీసుల అదుపులో ఉన్న బీఆర్ఎస్ నాయకులు

రాయికల్, సెప్టెంబరు 13: హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై దాడికి నిరసనగా హరీష్‌రావు పిలుపు మేరకు హైదరాబాద్ కమిషనరేట్‌కు బయలు దేరిన బీఆర్ఎస్ కార్యకర్తలను శుక్రవారం రాయికల్ ఎస్సై అనిల్ ఆధ్వర్యంలో పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించి సొంత పూచీకత్తుపై వదిలిపెట్టారు. అరెస్టు అయినవారిలో పట్టణ అధ్య క్షుడు ఎలిగేటి అనిల్‌కుమార్, కౌన్సిలర్లు మ్యాకల కాంతారావు, తురగ శ్రీధర్‌రెడ్డి, వల్లకొండ మహేష్‌గౌడ్, మారంపెల్లి సాయి కుమార్, పార్టీ సీనియర్ నాయకులు శ్రీరాముల సత్యనారాయణ, బాబా, గణేష్, తిరుపతి పాల్గొన్నారు.

ధర్మపురి: హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై దాడికి నిరసనగా హైదరాబాద్ వెళుతున్న బీఆర్ఎస్ నాయకులను శుక్రవారం ఉదయం ధర్మపురి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారందరిని వదిలి పెట్టారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో ధర్మపురి మాజీ ఎంపీపీ ఎడ్ల చిట్టిబాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ అయ్యోరు రాజేష్‌కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మొగిలి శేఖర్, పట్టణ అధ్యక్షులు ఆకుల రాజేష్ ఉన్నారు.

కథలాపూర్ : మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీ ఆర్ఎస్ నేతలను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఉద్యమ నాయకుడు హరీశ్‌రావును అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ హైదరాబాద్‌లో బీఆర్ఎస్ కార్యక్రమాలను నిర్వహించాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి సహా పలువురిని అదుపులోకి తీసుకున్నారు. మాజీ జడ్‌పీటీసీ నాగం భూమయ్య, నాంపల్లి లింబాద్రి, గుండారపు గంగాధర్, శేఖర్‌రెడ్డి ఉన్నారు.

పెగడపల్లి : ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై దాడికి నిరసనగా బీఆర్ఎస్ నాయకులు హైదరాబాద్ తరలివెళ్లి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించకుండా పెగడపల్లి మండలంలో ఆ పార్టీ నాయకులను ఎస్ఐ రవికిరణ్ ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. అనంతరం స్వంత పూచీకత్తుపై విడుదల చేశారు. పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి పలువురు నాయకులను అరెస్టు చేశారు.

మెట్‌పల్లి రూరల్ : బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని మెట్‌పల్లి పోలీసులు అడ్డుకున్నారు. శుక్రవారం మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డిని వెల్లుల్ల గ్రామంలో ఎస్సై చిరంజీవి అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రజాపాలన పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి నిరంకుశ పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. పోలీసుల అదుపులోకి తీసుకున్న వారిలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

కొడిమ్యాల : పాడి కౌశిక్‌రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు హైదరాబాదుకు వెలుతారన్న సమాచారంతో పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్టు అయిన వారిలో మండల బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్‌గౌడ్, రాజేశం, స్వామి, రమేష్, సల్మాన్, వెంకటి, రాజు, చంద్రమోహన్ ఉన్నారు.

గొల్లపల్లి : మండలంలో పలువురు బీఆర్ఎస్ నాయకులను ఎస్సై చిర్ర సతీష్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తు పై విడిచిపెట్టారు. మాజీ ఏఎంసీ చైర్మన్ కాంపెల్లి హన్మండ్లు, పార్టీ మండల శాఖ అధ్యక్షులు రమేష్, కో-ఆర్డీనేటర్ బోయపోతు గంగాధర్, యూత్ మండల శాఖ ఉపాధ్యక్షులు శోభన్‌గౌడ్, పాల్గొన్నారు.

పాఠశాలల్లో హిందీ దివస్

పెగడపల్లి, సెప్టెంబరు 13: మండలంలోని పలు పాఠశాలల్లో శుక్రవారం హిందీ దివస్ ఘనంగా జరుపుకున్నారు. హిందీ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో జ్యోతి ప్రజ్వలన చేసి భాషా దినోత్సవం గూర్చి వివరించారు. పిల్లలకు మిఠాయిలు పంచి పెట్టారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యురాలు లలిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: మండలంలోని డబ్బా గ్రామంలోని ప్రభుత్వ పాఠ శాలలో శుక్రవారం హిందీ దివాస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వివిధ పోటీలను, వ్యాచ రచన పోటీలను నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ప్రధానోపాధ్యా యులు తనుగుల రమేష్, ఉపాధ్యాయులు సత్యనారాయణ, అశోక్, రాజేష్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల, సెప్టెంబరు 13: మండలంలోని మల్యాల, తక్కళ్లపల్లి, మద్దుట్ల విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోని పలు గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు ట్రాన్స్‌కో ఏడీఈ బాలలింగం తెలిపారు. ఆయా సబ్‌స్టేషన్లలో మరమ్మతు పనులు జరుగనున్నందున మల్యాల, ముత్యంపేట, రాజారం, నూకపల్లి, తక్కళ్లపల్లి, మ్యాడంపల్లి, మానాల గ్రామాలకు ఉదయం 9.30 గంటల నుంచి 11.30 వరకు మద్దుట్ల, గొర్రెగుం డం, గొల్లపల్లి, రామన్నపేట, నూకపల్లి గ్రామాలకు ఉదయం 10 నుంచి 12గంటల వరకు సరఫరా ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

కొడిమ్యాల : కొడిమ్యాల విద్యుత్ సబ్ స్టేషన్ పరిదిలోని గ్రామాలకు శనివారం మద్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈఈ రఘునాథ్ తెలిపారు. పూడూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ఏఈఈ శ్రీ నాథ్ తెలిపారు. విద్యుత్ సబ్ స్టేషన్‌లలో మేన్టనెన్స్ పనులు ఉన్నందున సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. కొడిమ్యాల, పూడూర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌ల పరిధిలోని గ్రామాల వినియోగదారులు సహకరించాలని విద్యుత్ అధికారులు కోరారు.

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలంలోని పొలాస సబ్‌స్టేషన్, లక్ష్మీపూర్ సబ్‌స్టేషన్ల పరిధిలోని పొలాస, లక్ష్మీపూర్, గుల్లపేట, అగ్రికల్చర్ కాలేజీ, జాబితాపూర్, ధర్మారం, తిమ్మాపూర్, అనంతారంరోడ్డం గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని పొలాస ఏఈ సుందర్ తెలిపారు.

సిబ్బందికి పెండింగ్ వేతనాలు చెల్లించాలి

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్

కొడిమ్యాల, సెప్టెంబరు 13: గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో సీఐటీయు మండల సమావేశం జిల్లా అధ్యక్షుడు కోమటి చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్యదర్శి మాట్లాడుతూ గతంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల రైతులు, చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకునేవారన్నారు. ప్రస్తుతం రాష్ట్రం ప్రభుత్వం 5-6 నెలలుగా కార్మికులకు వేతనాలు చెల్లించక పోవటంతో వారు ఆర్థిక ఇబ్బందులు తట్టు కోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కార్మికులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్నా హామీలను నిలబెట్టు కోవటంలో ఎలాంటి ప్రయత్నాలు చేయటంలేదని విమర్శించారు. పెండింగ్ వేతనాల చెల్లింపు, మల్టీపర్పస్ విదానం రద్దు చేస్తు, కార్మికులను పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అంతక ముందు సిబ్బందికామ్రెడ్ సీతారాం ఏచూరి చిత్ర పటానికి నిశాళులు అర్పించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు వెంకటాచారి, నాయకులు దేవయ్య, మొహన్, పోచయ్య, దుర్గయ్య, రాజయ్య, రమేష్ ఉన్నారు.



మాట్లాడుతున్న శ్రీకాంత్

సంక్షిప్త సమాచారం

కథలాపూర్, సెప్టెంబరు 13 : మండలంలోని ఊట్‌పల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మామిడిపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికకాగా నాయకులు సన్మానించారు. రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, మాజీ జడ్‌పీటీసీ నాగం భూమయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండారపు సౌజన్య గంగాధర్, ఉన్నారు.

భీమారం : భీమారం మండల కేంద్రంలోని బీసీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు సంపత్ కుమార్ బదిలీపై వెళ్లగా బీసీ కాలనీ లయన్స్ యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు. అలాగే మండల కేంద్రానికి చెందిన లైన్‌మెన్ జేఎల్‌ఎం నుంచి ఏఎల్‌ఎంగా పదోన్నతి పొందగా ఆయనను లయన్స్ యూత్ సభ్యులు సన్మానించారు.

కథలాపూర్ : మండలంలోని పెగ్గెర్ల శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడిగా బెజగం గంగాధర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా మల్లేశంగౌడ్, సభ్యులుగా గడ్డం లింగారెడ్డి, చెన్నవేని గణేశ్, ఎడ్ల రణధీర్, నక్క దేవదాసు, చందనగిరి శంకర్, చెదలు రమేశ్‌ను ఎన్నుకున్నారు. గ్రామస్థుల సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

●మూడు రోజులుగా మండల కేంద్రంలో కొనసాగుతున్న గ్రామీణ క్రీడల్లో మాస్ట్రో పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. అండర్ 14 కబడ్డీ మొదటి స్థానం, అండర్ 17 విభాగంలో కబడ్డీ, ఖోఖోలో మొదటి స్థానాల్లో నిలిచారు. అండర్ 17 బాలుర విభాగంలో షార్ట్‌పుట్‌లో చెదలు వరుణ్, జీకూరి రవితేజ ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారని కరస్పాండెంట్ ఆకుల రాజేశ్, ప్రిన్సిపాల్ రంజిత్ తెలిపారు. డిస్కస్‌త్రో, రన్నింగ్ అండర్ 14, 17 విభాగాల్లో ప్రతిభ చాటారని తెలిపారు.

బుగ్గారం: డిటోనేటర్ల గోదాం నిర్మాణ అనుమ తులు నిలిపి వేయాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు, వీడీసీ కోర్ కమిటీ చైర్మన్ చుక్క గంగారెడ్డి డిమాండ్ చేశారు.

●కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడిగా కొడిమ్యాల రాజన్న ఎంపికయ్యారు. శుక్రవారం జిల్లా అధ్యక్షుడు మామిడిపల్లి కృష్ణ ఆధ్వర్యంలో మండల కార్యవర్గం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా దుర్గాప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా చిలుకయ్య, వృత్తి విభాగం మొందయ్య, మహిళ విభాగం లక్ష్మి, రాజకీయ విభాగం కొమురయ్య, యువజన విభాగం పోచరాజు ఎన్నిక య్యారు.

కోరుట్ల : పట్టణంలోని రైజింగ్ స్కూల్‌లో ఎల్లో కలర్ డేను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎల్లో కలర్ డ్రె స్సులను ధరించి రంగు ప్రాముఖ్యతను తెలియ జేశారు. ప్రిన్సిపాల్ కుడేలా రాజేంద్రప్రసాద్, కరస్పాండెంట్ కుడేలా లిఖిత ఉన్నారు.

భీమారం : మండల కేంద్రంలోని సీడీపీవో మమత ఆధ్వర్యంలో శుక్రవారం పోషణమాస వేడుకలను ఘనంగా నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు పౌష్ఠికాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణులుకు సీమంతాలు చేసి, పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు. అంగన్‌వాడీ సూపర్ వైజర్ భాగ్యలక్ష్మి, సైని మాత్యు, సీహెచ్‌వో పాల్గొన్నారు.

బీర్‌పూర్: గ్రామాలలో పారిశుధ్య పనులపై అన్ని గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు ప్రత్యేక దృష్టి సారించాలని మండల ప్రత్యేకాధికారి చెక్రు అన్నారు. శుక్రవారం బీర్‌పూర్ మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లచ్చాలు, డిప్యూటి తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీవో రామకృష్ణ రాజు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాయికల్: విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన మండలంలోని కైరిగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి జె. వెంకటేష్‌ను సస్పెండ్ చేస్తూ రాయికల్ ఎంపీడీవో చిరంజీవి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఇంటి రిజిస్ట్రేషన్ కోసం రూ.30 వేలు తీసుకున్నారని, పెన్షన్ పంపిణీలో రూ.100 తగ్గించి ఇవ్వడం, ఉపాధి హామీ పనులకు సంబంధించి డబ్బుల చెల్లింపు విషయంలో అవకతలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయని పేర్కొన్నారు.

భీమారం : మండలంలోని మాచాపూర్ రేణుకా రైస్ మిల్లులో ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన 176 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సీసీఎస్ అధికారులు శుక్రవారం పట్టుకున్నారు.

రాయికల్: మండలంలోని రామాజీపేట గ్రామంలో మూడు డెంగ్యూ కేసులు నమోదు కావడంతో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.

బుగ్గారం: డిటోనేటర్ల గోదాం నిర్మాణ అనుమతులు నిలిపి వేయాలని తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షుడు, వీడీసీ కోర్ కమిటీ చైర్మన్ చుక్క గంగారెడ్డి డిమాండ్ చేశారు.